# చందమామా రావో జాబిల్లి రావో

అన్నమాచార్య

చందమామా రావో జాబిల్లి రావో
కుందనపు పైడి కోర వెన్న పాలు తేవో ||

నగుమోము చక్కనయ్యకు నలువ పుట్టించిన తండ్రికి
నిగమములందుండే అప్పకు మా నీలవర్ణునికి |
జగమెల్ల ఏలిన స్వామికి చక్కని ఇందిర మగనికి
ముగురికి మొదలైన ఘనునికి మా ముద్దుల మురారి బాలునికి ||

తెలి దమ్మి కన్నుల మేటికి మన్చి తియ్యని మాటల గుమ్మకు
కలికి చేతల కోడెకు మా కతలకారి ఈ బిడ్డకు |
కులముద్ధరించిన పట్టెకు మంచి గుణములు కలిగిన కోడెకు
నిలువెల్ల నిండ వొయ్యారికి నవనిధుల చూపుల చూచే సుగుణునకు ||

సురల గాచిన దేవరకు చుంచు గరుడు నెక్కిన గబ్బికి
నెరవాది బుద్ధుల పెద్దకు మా నీటు చేతల పట్టికి |
విరుళ వింటివాని అయ్యకు వేవేళ రూపుల స్వామికి
సిరిమించు నెరవాది జనకు మా శ్రీ వేంకటనాధునికి ||



www.bharatiweb.com

www.bharatiweb.com